## సైలాని బాబా దర్గాలో
## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు


3లో

# PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## పరకాల కౌన్సిల్ తొలి సమావేశం
## ప్రశాంతంగా... కొందరి ప్రవర్తనపై ప్రజల్లో చర్చ



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 76 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 14 మార్చి 2026


## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు
# సిద్ధం చేయండి

**- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**


2లో

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

**- ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**


2లో



## దేశంలో గ్యాస్ కొరత లేదు

**- ప్యానిక్ బుకింగ్స్ అవసరం లేదు: కేంద్రప్రభుత్వం స్పష్టీకరణ**


**న్యూఢిల్లీ,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎల్‌పీజీ కొరత ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఎలాంటి భయాందోళనలు వద్దని, 'ప్యానిక్ బుకింగ్' అవసరం లేదని తెలిపింది. సంక్షోభం లేదని వివరించింది. గృహావసరాల కోసం ఎలాంటి అంతరాయం లేకుండా పైపుల ద్వారా సహజ వాయివు , కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాకు భరోసా ఇచ్చింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రులు, హాస్టల్స్‌కు ఎల్‌పీజీ సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్టు మిగతా2లో...

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

**20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం**
**అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది**
**ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం**
**వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు**
**నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు**
**మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?**
**మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి మిగతా2లో...



## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగతా2లో...

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

**శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ**
**కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం**



**గువాహటి,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరార్ఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక మిగతా2లో...

## మూసీ ప్రక్షాళనను ఎప్పుడూ వ్యతిరేకించలే...

**● ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం ● మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం ● మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి ● పదేపదే బిజెపిని విమర్శించడం అపండి ● తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు**



**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్టును కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు మిగతా2లో...

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

**- మన్ననూరులో స్వాగతం పలికిన కలెక్టర్**



**నాగర్ కర్నూల్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. గవర్నర్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించు కునేందుకు హైదరాబాద్ నుంచి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ మిగతా2లో...

## ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం సమీక్ష

**కేంద్రం మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు**
**అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చిన మంత్రి ఉత్తమ్**
**మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం కమిటీలు**



**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా నెలకొన్న ఇంధన, గ్యాస్ సరఫరా పరిణామాలపై తెలంగాణ ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టింది. అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా అనేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని గుర్తు చేస్తూ.. ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఉత్తమ్ పలు కీలక వివరాలను వెల్లడించారు. మార్కెట్‌లో కొంత మేర గ్యాస్ కొరత ఉందని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిందని, దానికి అనుగుణంగా రాష్ట్రాలకు కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని మంత్రి మిగతా2లో...

## తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల లడ్డూ వ్యవహారంలో దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఈ వ్యవహారంపై కామెంట్లు చేయకుండా నిలువరించాలని మానూరు శ్రీనివాస్ పిటిషన్ వేశారు. ఈ కామెంట్లపై సీబీఐ మిగతా2లో...

# అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

**హైదరాబాద్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. మీ సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు. కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు. ఎంతసేపు రంగారెడ్డి జిల్లా గురించే ఆలోచిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు.

# నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువుకోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

# మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే...

(మొదటి పేజీ తరువాయి)

సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్‌పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు. అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

**అమరావతి,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ఆవరణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు పంజాబ్, హరియాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు నుంచి జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో రెండో స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా.. ప్రస్తుతం 33 మంది ఉన్నారు. జస్టిస్ లిసా గిల్ రాకతో ఈ సంఖ్య 34కు పెరిగింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత ఆమె సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డ్ సృష్టించనున్నారు.

## దేశంలో గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. మార్చి 2026తో పోల్చుకుంటే దేశంలో ఎల్‌పీజీ ఉత్పత్తి 40 శాతం పెరిగిందని, అదనంగా రాష్ట్రాలకు 48,000 కిలోలీటర్ల (సుమారు 48 మిలియన్ లీటర్లు) కిరోసిన్ పంపిణీ చేశామని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లకు బొగ్గు సరఫరా చేయాలని కోల్ ఇండియాను ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముందు యావరేజ్‌గా 55.7 లక్షల బుకింగ్‌లు ఉంటే మార్చి 12 నాటికి అది 75.7 లక్షలకు పెరిగిందని, భయాల కారణంగానే బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని సుజాతా శర్మ తెలిపారు. ఎల్పీజీపై ఒత్తిడి తగ్గేందుకు పీఎన్‌జీ కనెక్షన్లకు మళ్లాలని ప్రజలను కోరారు. క్రూడాయిల్‌కు సంబంధించి 258 మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీ మనకు ఉందని, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నామని వివరించారు. ప్రధానమైన అర్బన్ సిటీలు, కేంద్రాల్లో కమర్షియల్ వినియోగదారుల ఆందోళన, సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కమర్షియల్ వినియోగదారులు స్థానిక సీజీడీ (సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్) నెట్‌వర్క్ ప్రొవైడర్‌ను కానీ, సంబంధిత డీలర్‌ను కానీ సంప్రదించి పీఎన్‌జీ కనెక్షన్ పొందవచ్చని సూచించారు. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో తగినన్ని పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని, బంక్‌లు ఖాళీ అయినట్టు 25,000 డిస్ట్రిబ్యూటర్లలో ఏ ఒక్కరి నుంచీ తమకు సమాచారం లేదని సుజాతా శర్మ తెలిపారు. వదంతులను విశ్వసించవద్దని, ప్యానిక్ బైయింగ్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం అనంతరం శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూపై టిషన్ కొట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి దర్యాప్తు జరపలేదని పేర్కొన్నారు. అయితే.. దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది. అన్ని అంశాలు పరిశీలించాకే సీబీఐతో సిట్ వేయించామని పేర్కొంది. ఏదైనా ఉంటే సీబీఐ ముందే చెప్పుకోవాలని సూచించింది.

## ఇంధన, గ్యాస్ కొరతపై ప్రభుత్వం సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచామని కేంద్రం తెలిపిందని, ఈ నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి 1740 కిలో లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో సివిల్ సప్లై కమిషనర్, పోలీస్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, వైద్య అధికారులు ఒఖఉ కంపెనీ ప్రతినిధులతో కూడిన కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయి. కమాండ్ కంట్రోల్ రూమ్: హైదరాబాద్‌లోని సివిల్ సప్లై కార్యాలయంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, సరఫరాలో అంతరాయాలను నివారిస్తున్నారు. తమను కూడా అత్యవసర సేవల కింద గుర్తించి సిలిండర్లు సరఫరా చేయాలని హోటల్, రెస్టారెంట్ యజమానులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అత్యవసర సేవలకు గ్యాస్ కొరత లేకుండా చూసే పూర్తి బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని ఉత్తమ్ చెప్పారు.

# పరకాల కౌన్సిల్ తొలి సమావేశం ప్రశాంతంగా... కొందరి ప్రవర్తనపై ప్రజల్లో చర్చ

**పరకాల, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీకి సంబంధించిన తొలి కౌన్సిల్ సమావేశం శాంతియుత వాతావరణంలో నిర్వహించబడింది. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చలు సాగుతూ సమావేశం ప్రశాంతంగా ముగిసింది. అయితే సమావేశం అనంతరం కొంతమంది కౌన్సిలర్ల ప్రవర్తనపై పట్టణంలో చర్చలు మొదలయ్యాయి.పట్టణ ప్రజల అభిప్రాయం ప్రకారం, గతంలో ప్రజల మధ్య కలిసిమెలిసి తిరుగుతూ ప్రతి ఒక్కరిని "నమస్తే" అంటూ ఆప్యాయంగా పలకరించే కొందరు కౌన్సిలర్లు, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవర్తనలో మార్పు చూపుతున్నారని అంటున్నారు. కొంతమంది కౌన్సిలర్లు అధికార దర్పం ప్రదర్శిస్తూ, గర్వంగా ప్రవర్తిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల మధ్య వినిపిస్తున్న మాటల ప్రకారం, ఇటీవల కొందరు కౌన్సిలర్లు మాట్లాడే తీరు, ప్రవర్తనలో గర్వం ఎక్కువగా కనిపిస్తోందని, అది ప్రజలలో అసంతృప్తిని




కలిగిస్తున్నదని అంటున్నారు. ప్రజలతో దగ్గరగా ఉండే ప్రజాప్రతినిధులుగా ఉండాల్సిన వారు, అధికారంలోకి వచ్చిన వెంటనే మారిపోతే ప్రజల నమ్మకం దెబ్బతింటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, అధికార దర్పం చూపకుండా వినయంతో వ్యవహరించాలని పలువురు పట్టణ వాసులు సూచిస్తున్నారు. ప్రజలతో అనుసంధానం కొనసాగిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తేనే ప్రజాప్రతినిధులపై నమ్మకం పెరుగుతుందని వారు పేర్కొంటున్నారు.మొత్తానికి పరకాల మున్సిపాలిటీలో తొలి కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా ముగిసినప్పటికీ, కొంతమంది కౌన్సిలర్ల ప్రవర్తనపై ప్రజల్లో చర్చ సాగుతుండటం గమనార్హం. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పట్టణ వాసులు ఆకాంక్షిస్తున్నారు.

# మధు గార్డెన్లో నేడు దావతే ఇఫ్తార్‌ను విజయవంతం చేయండి..

### ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్...

**కరీంనగర్ టౌన్ మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని కమాన్ టూ హౌసింగ్ బోర్డ్ రోడ్ లో గల మధు గార్డెన్ లో ఎంఐఎం పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్ తో పాటు భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు నిర్వహించ తలపెట్టిన దావతే ఇఫ్తార్ కార్యక్రమ సన్నాహక ఏర్పాట్లను, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి మధు గార్డెన్ చేరుకొని ఏర్పాట్లపై



పరిశీలించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ దావతే ఇఫ్తార్ లో ఉపవాస దీక్షలు పాటించే ప్రతిఒక్కరికి ఆహ్వానం ఉందని, ఉమ్మడి జిల్లాకు చెందిన, కరీంనగర్ నగరానికి సంబంధించిన ఎంఐఎం పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో, సుమారు 3వేల మందికి సరిపడా భోజన ఏర్పాట్లు, ఇఫ్తార్ విందు ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సాయంత్రం 4:30 గంటల మధు గార్డెన్ చేరుకొని మౌలాన ఆధ్యాత్మిక ప్రసంగం ఉంటుందన్నారు. అనంతరం ఉపవాస దీక్షను విరమించి ఇఫ్తార్ చేసుకొని, ఇదే ఫంక్షన్ హాల్లో మగ్రిబ్ నమాజ్ చేసుకునేలా ఏర్పాటు చేశామని, అనంతరం భోజన ఏర్పాట్లను చేశామన్నారు. కావున కరీంనగర్ పట్టణ ముస్లిం సమాజం భారీ సంఖ్యలో తరలివచ్చి ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావతే ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, టౌన్ కమిటీ మొయిజుద్దీన్ ఖాద్రి, ఇబ్రహీం, ఆతిన, అబ్దుల్లా అసిమ్, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, నాయకులు అహ్మద్ మొహియుద్దీన్ బాబుజానీ, అజర్ దబీర్, వాజిద్ అలీఖాన్, సాజిద్, ఫసియుద్దీన్ ఖాలీద్, ఖమరుద్దీన్ షబ్బీర్, నిజాం, నౌమాన్, మిర్జా పాషా, తయ్యబ్, ఎక్బాల్, శాలిమార్ రిజ్వాన్, షాకిర్, బాబూమియా తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి: జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ. సిద్ధార్థ రెడ్డి

**ములుగు జిల్లా, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** శనివారం నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు ఏ. సిద్ధార్థ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు నియమించబడ్డారని చెప్పారు. అలాగే జిల్లాలో మూడు సి-సెంటర్లు ఉండగా వాటికి ప్రత్యేకంగా సి-సెంటర్ కస్టోడియన్లు నియమించబడ్డారని వివరించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రంలోకి హాల్ టికెట్ మినహా



ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రానికి గంట ముందుగా చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు తెలిపారు.జిల్లాలో మొత్తం 3290 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీటి వసతి, అవసరమైన వైద్య సౌకర్యం, పరీక్షా గదుల్లో తగినంత వెలుతురు మరియు గాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు జూమ్ మీటింగ్ ద్వారా సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే సమయంలో అవసరంలేని వస్తువులు తీసుకువస్తే, పరీక్షా కేంద్రం బయట ఏర్పాటు చేసిన క్లాక్ రూమ్‌లో భద్రపరచుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకురావాలని, ఒకవేళ హాల్ టికెట్ పోయినట్లయితే ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌ను కూడా అంగీకరిస్తామని తెలిపారు.పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలను సందర్శించిన ఎంపీడీవో




**వెంకటాపూర్,మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా ఎంపీడీవో రాజువెంకటాపూర్ మండలం జవహర్ నగర్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల , కళాశాల





ను సందర్శించి,రికారులను పరిశీలించారు. ఉపాధ్యాయుల పనితీరు, వసతుల కల్పన, ఇతర అంశాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకుని వారితో భోజనం చేశారు. అనంతరం విద్యాలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయు లకు సూచించారు.వార్షిక పరీక్షలకు హాజరయ్యే పదవ




తరగతి విద్యార్థులకు తగు సూచనలు చేశారు

# సైలాని బాబా దర్గాలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



**దామెర, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శుక్రవారం దామెర మండలం ఓగులాపూర్ గ్రామంలోని సైలాని బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాలో మతపెద్దలతో కలిసి నమాజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదిగా మాత్రమే కాకుండా సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ మానవత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. రంజాన్ నెలలో ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగి సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పాలని ఆకాంక్షించారు.అలాగే ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్రంలో శాంతి భద్రతలు బలపడాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.దర్గాకు విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ముస్లిం పెద్దలు, గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి దువాలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


# గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

### ● టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్ మేనేజర్ సరిరామ్



**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఖమ్మం రీజియన్‌లో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌షిప్ శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్ మేనేజర్ సరిరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.బి.కాం, బి.ఎస్సి, బి.బి.ఎ, బి.సి.ఎ, బి.ఏ, ఇంజనీరింగ్/ డిప్లమా వంటి డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అప్రెంటిస్‌షిప్‌కు అర్హులని పేర్కొన్నారు. ముఖ్యంగా 2021 సంవత్సరం తర్వాత డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వ ఎన్ఎటిఎస్ 2.0 పోర్టల్ (https://nats.education.gov.in/) ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రక్రియ మార్చి 14, 2026 నుండి మార్చి 23, 2026 వరకు కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఖమ్మం రీజియన్ పరిధిలోని డిపోలు, వర్క్‌షాపుల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అప్రెంటిస్‌షిప్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని ఆర్ఎం సరిరామ్ తెలిపారు.

# నేటి అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి: బిజెపి నేత తోట సాగర్ పిలుపు



**కరీంనగర్,మార్చి13(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఈనెల 14 శనివారం రోజున చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్ర కు ప్రజలంతా తరలిరావాలని బిజెపి నాయకులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ పిలుపునిచ్చారు. 14వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురి సమీపంలోని మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు పార్టీలకు అతీతంగా జరుగుతున్న ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు, యువత, హనుమాన్ దీక్షపరులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 16 నుంచి ఒంటి పూట బడులు: జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద



**పెద్దపల్లి, మార్చి-13 (పిసిడబ్ల్యూన్యూస్) :** ఈ నెల 16 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు , ప్రభుత్వ ఆమోదం పొందిన ప్రైవేటు పాఠశాలలు, కేజీబీవీ స్కూల్స్, ఆదర్శ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఒంటి పూట బడులు నడపాలని తెలిపారు. పాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఉన్నట్లయితే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పాఠశాలలను నడపాలని, ఇట్టి నిబంధనలు ఏదైనా పాఠశాల యాజమాన్యం ఉల్లంఘించినట్లు దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉచిత టైలరింగ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం




**కూకట్ పల్లి, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ కూకట్ పల్లి ఆధ్వర్యంలో మహిళలకు 15 రోజుల ఉచిత టైలరింగ్ కోర్సు నిర్వహిస్తున్నట్లు కూకట్ పల్లి బ్రాంచ్ డైరెక్టర్ దీపిక తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కలిగిన ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల పట్ల మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఇటువంటి వృత్తి విద్యా కోర్సుల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.సంస్థ మంచి ఉద్దేశంతో మహిళలకు ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ రంగంలో అవగాహన కల్పించేందుకు 15 రోజుల ఉచిత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోర్స్ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్స్ ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు.ఈ కోర్సులో రోజుకు 3 గంటల శిక్షణ అందించబడుతుందని చెప్పారు.ఈ శిక్షణలో రోజుకు రెండు బ్యాచ్ లు ఉంటాయి: మొదటి బ్యాచ్: ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రెండవ బ్యాచ్: మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. ఈ నెల 16వ తేదీ నుండిశిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. టైలరింగ్ నేర్చుకోవాలనుకునే ఆసక్తి గల మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం సెల్: 9573909009/9030610055 నంబర్ లలో సంప్రదించండి.

# సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజా నాయకురాలు కల్వకుంట్ల కవిత: రాకేష్ గైక్వాడ్

● రాకేష్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు








**హైదరాబాద్ మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆత్మగౌరవం కోసం నిరంతరం పోరాడే ధైర్యవంతురాలు మహిళా శక్తికి ప్రతీక ప్రజల కోసం సేవ చేసే నాయకురాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా హరి బోలి డివిజన్ తెలంగాణ జాగృతి యువ నాయకులు రాకేష్ గైక్వాడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ గైక్వాడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ఎన్నో పోరాటాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న కల్వకుంట్ల కవితను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఎన్నో ఆటుపోట్లును ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తు, మహిళా ధైర్యానికి ప్రతిరూపం తెలంగాణ గౌరవానికి ప్రతీక, పదవులు వచ్చినా పోయిన ప్రజల కోసం చేసే సేవా ఎప్పటికీ నిలిచి పోతుందని ప్రజల గుండెల్లో ఆదరణతో ముందుకు వెళుతున్న కల్వకుంట్ల కవితకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కవిత ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పురోగతి సాధిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫౌండర్ చైర్మన్ వ్యాసభట్టు శ్రీవాణి చౌదరి, తెలంగాణ జాగృతి స్టేట్ కార్యనిర్వాక కార్యదర్శి ధూగుంట్ల నరేష్ ప్రజాపతి, తెలంగాణ జాగృతి యూత్ వింగ్ అల్వాల జితేందర్, బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ ఏల్కొండ రామకోటి, ఎస్టీ సెల్ నాయకుడు రాంజీ నాయక్, తెలంగాణ జాగృతి హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి వ నాయకులు హర్ష అస్తానా, శ్రీకర్, రాజు తారకేశ్వరి నేత ,రాజ్ కుమార్, ఓంకార్ స్వామి, నందాల అనిల్ కుమార్, నితీష్, నిలై భూషణ్ రాయ్, అస్థాన, రూప్ సింగ్, సచిన్, శశి, పల్లవి ముఖేష్, రాహుల్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గర్శకుర్తి సరస్వతి హైస్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ






**గంగాధర మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారిచే శుక్రవారం రోజున సరస్వతి హై స్కూల్ యందు నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో మా పాఠశాలకు సుమారు 70 మంది విద్యార్థినీ, విద్యార్థులు కరాటే పోటీలలో పాల్గొని వారి, వారి స్థాయికి తగ్గ ప్రతిభను ప్రదర్శించి కరాటేలోని వివిధ స్థాయి బెల్టులను,సర్టిఫికెట్లను పాఠశాల కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ శిక్షణలో, ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఎగ్జామినర్ కే. వసంత కుమార్ పర్యవేక్షణలో సాధించారు. ఇట్టి బెల్టులను వసంత కుమార్ తో పాటు గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు అందించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్ తెలిపారు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ మిట్టపల్లి మాధవి తో పాటు ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

● మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్




**కల్లూరు, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించండని కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నోడల్ స్పెషల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డి,తో కలిసి కల్లూరు 3వ వార్డులో విస్తృతగా పర్యటించారు.ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ మాట్లాడుతూడ్రైన్ వ్యవస్థను పరిశీలించి, శానిటేషన్ సిబ్బంది కాల్వలను శుభ్రపరిచటం, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు అని పేర్కొన్నారు. త్రాగునీటి సమస్యలు, పారిశుధ్యంపై శాశ్వత పరిష్కారాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు . మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తామనీ మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనుంతరం నిర్వహించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దాసరి సుధారాణి, మాజీ సర్పంచ్ బంక బాబు, శ్రీలం కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు , ఏఈ సురేష్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో ఆర్టీసీ ప్రయాణికులకు చల్లని కబురు

● సత్తుపల్లి నుండి హైదరాబాదు ● ప్రతిరోజు 6 ఏసీ, 17 సూపర్ లగ్జరీ బస్సులు ● సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ






**సత్తుపల్లి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి డిపో నుండి ప్రతిరోజు హైదరాబాదుకు హైదరాబాదు నుండి సత్తుపల్లి కి 6 ఏసి బస్సులు ,17 సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతిరోజు సత్తుపల్లి నుండి హైదరాబాదుకు, హైదరాబాదు నుండి సత్తుపల్లికి 6 ఏసీ బస్సులు నడుపుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి నుండి హైదరాబాదు బిహెచ్ఈఎల్ కు ఉదయం 7.45, 9.15,10.00 రాత్రి 9.00, 9.45,10.30బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి కి ఏసి బస్సులు ఉదయం 8.00, 9.00, 10.00రాత్రి 9.00, 10.00, 11.00సత్తుపల్లి నుండి హైదరాబాదు సూపర్ లగ్జరీ3.40 ఎంజీబీఎస్, 5.10 ఎంజీబీఎస్, 6.00 బీహెచ్ఈఎల్, 7.30 ఎంజీబీఎస్, 8.20 బీహెచ్ఈఎల్, 8.45 జీడిమెట్ల, 9.40 ఈసీఐఎల్, 10.45 ఎంజీబీఎస్ మధ్యాహ్నం 12.30 ఎంజీబీఎస్ 2.00 ఎంజీబీఎస్ 3.30 ఎంజీబీఎస్. సాయంత్రం 4.00 ఎంజీబీఎస్ రాత్రి 9.00 ఈసీఐఎల్, 9.30 బీహెచ్ఈఎల్, 10.00 బీహెచ్ఈఎల్, 10.15 జీడిమెట్ల, 10.40 గచ్చిబౌలి,11.15 లహరి స్లీపర్.హైదరాబాదు నుండి సత్తుపల్లి సూపర్ లగ్జరీ బస్సులుఉదయం 4.40, 5.50, 6 20 బీహెచ్ఈఎల్ నుండి 7.00 ఎంజీబీఎస్ నుండి 7.00 బీహెచ్ఈఎల్ నుండి, 7.15 జీడిమెట్ల నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 11.15 బీహెచ్ఈఎల్ నుండి మధ్యాహ్నం 2.20 ఎంజీబీఎస్ నుండిసాయంత్రం 4.15 ఎంజీబీఎస్ నుండి, 6.00 ఎంజీబీఎస్ నుండి, రాత్రి 8.40 గచ్చిబౌలి నుండి, 8.45 ఎంజీబీఎస్ నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 9.20 జీడిమెట్ల నుండి, 9.20 లహరి స్లీపర్ బీహెచ్ఈఎల్ నుండి, 9.40 బీహెచ్ఈఎల్ నుండి,అదేవిధంగా సత్తుపల్లి నుండి తిరుపతి మధ్యాహ్నం 3 గంటలకు, తిరుపతి నుండి సత్తుపల్లి మధ్యాహ్నం 3 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ప్రయాణికులను కోరారు.

# గర్శకుర్తిలో ఆకలి చావు... ఒకప్పుడు గ్రామాన్ని శాసించిన దొర



**గంగాధర మార్చి 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఒకప్పుడు గ్రామంలో ప్రభావం చూపిన వ్యక్తి నేడు ఆకలి బాధలతో అలమటిస్తూ ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది .వివరాల్లోకి వెళితే..గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన కల్వకోట విజేందర్ రావు (78) అనే వృద్ధుడు ఆర్థిక ఇబ్బందులు, సరైన ఆహారం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ చివరకు ఆకలి చావుకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఒకప్పుడు గ్రామంలో దొరగా పేరొందిన ఆయన కాలక్రమేణా పరిస్థితులు మారి ఒంటరిగా జీవిస్తూ కష్టాలు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో ఆయనకు సరైన ఆదాయం లేకపోవడంతో రోజువారీ ఆహారం కూడా దొరకని పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆకలి బాధలతో అలమటిస్తూ ఆయన మృతి చెందడం గ్రామ ప్రజలను కలచివేసింది.ఈ ఘటనపై గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేద వృద్ధులకు తగిన సహాయం అందించాలని కోరుతున్నారు.

# చిట్యాల పోలీసుల మెరుపు దాడులు గుడుంబా విక్రేత అరెస్ట్, ఇసుక ట్రాక్టర్ సీజ్.

**చిట్యాల మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చిట్యాల SI సతీష్ తెలిపారు. మండలంలో అక్రమ గుడుంబా విక్రయాలు మరియు అనుమతి లేని ఇసుక రవాణాపై జరిపిన దాడుల వివరాలను ఆయన వెల్లడించారు. **నిషేధిత గుడుంబా పట్టివేత** నిషేధిత గుడుంబా తిరుమలపురం గ్రామానికి చెందిన వ్యక్తి విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందింది. దీనిపై తక్షణమే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి సతీష్ స్పందించిన ASI సమ్మి రెడ్డి మరియు కానిస్టేబుల్ సందీప్, నీ పంపించగా నిందితుడి ఇంటి వద్ద 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.**అక్రమ ఇసుక రవాణాపై చర్యలు** కాల్వపల్లి నుండి భూపాలపల్లికి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అనుమతి లేని ఇసుక రవాణాకు పాల్పడినందుకు వీరిపై కేసు నమోదు చేశారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్




**చిట్యాల, మార్చి 13: (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని సీజ్ చేసినట్లు చిట్యాల సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ పి సతీష్ తెలిపారు.పై అధికారుల ఆదేశాల మేరకు చిట్యాల ఎస్.ఐ సతీష్ పర్యవేక్షణలో, జడలపేట క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఎం. సురేందర్ కానిస్టేబుల్స్ నాగరాజు, మరియు బుర్ర రంజిత్ పాల్గొన్నారు. కాల్వపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక లోడుతో వస్తున్నఇసుక రవాణాకు సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు లేవని తేలింది. నిందితుడు పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# జన సంచారం ఉన్న స్థలంలో చెత్త వేయరాదు

- ములుగు మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ కేశెట్టి నవీన్








**ములుగు జిల్లా, మార్చి 13(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి గ్రామ ప్రజలకి తెలియజేయునది ఏమనగాగ్రామం లో ఎవరి ఇంటి వద్ద ఐనా ఏదైనా ఫంక్షన్లు అయినప్పుడు ప్లేట్స్ చెట్టు కుంట దగ్గర వేయడం వలన ఆ పరిసర ప్రాంతం లో దూర్వసన వస్తుంది తరచూ ప్రజలు రైతులు పొలాల దగ్గరికి వెళ్తూ ఉంటారు మరియు బర్రెలు కుడా అటు వైపు వెళ్ళినప్పుడు అవి ఆ వ్యర్థలను తినడం వలన వాటికీ కుడా ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉంది. మున్సిపాలిటీ సిబ్బంది కి కుడా అది క్లియర్ చేయడం ఇబ్బందిగా మారుతుంది కావున ఇప్పటి నుండి ఎటువంటి ఫంక్షన్స్ ఉంటే ముందుగానే మున్సిపాలిటీ కి తెలియజేస్తే చెత్త బండి వచ్చి మొత్తం చెత్త ఒకే సారి తీస్కొని వెళ్తారు కావున దయచేసి గ్రామ ప్రజలందరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము అని పి సి డబ్ల్యూ న్యూస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు ములుగు మున్సిపాలిటీ 11వ వార్డ్ కౌన్సిలర్ కేశెట్టి నవీన్

# యువత భవిష్యత్తును బాధ్యతగా తీసుకోవాలి: చిట్యాల ఎస్ఐ సతీష్




**చిట్యాల మార్చి 13 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోపరీక్షలు ముగిసిన తరుణంలో విద్యార్థులు మరియు యువత పెడదారి పట్టకుండా ఉండాలని SI సతీష్ హెచ్చరించారు:అసాంఘిక కార్యకలాపాలకు యువత పేకాట, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.నీటి వనరుల వద్ద జాగ్రత్త పరీక్షలు పూర్తయ్యాక పిల్లలు ఈత కోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని.చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. యువత తమ భవిష్యత్తును బాధ్యతగా నిర్మించుకోవాలి. ఎస్సై సతీష్ తెలిపారు.

## ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్స్ అండ్ యూత్ ఫెడరేషన్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలుగా కలకొండ విజయలక్ష్మి నియామకం






**ఉప్పల్ మార్చి13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ డివిజన్ ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలిగా కలకొండ విజయలక్ష్మి ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా వింగ్ అధ్యక్షురాలు కాసోజు శంకరమ్మ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా మహిళలు సమాజంలో అభివృద్ధి చెందినప్పుడే అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో నిలబడతారని నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర మహిళా వింగ్ అధ్యక్షురాలు కాసోజు శంకరమ్మ, జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ చారి, జాతీయ మహిళా అధ్యక్షురాలు సుమన, జాతీయ గౌరవ అధ్యక్షులు జగదీష్ ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నమ్మోజు నాగలక్ష్మి, లక్ష్మీ నరసింహ సేన చారి, శ్రీశైలం శ్రీనివాస్ చారి, సునీల్ చారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, డివిజన్ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేపడతానని, సంఘ అభివృద్ధికై పాటుపడతానని, మహిళలకు మార్గదర్శకత్వం అందిస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా అన్నారు

## 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు: 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు



**కల్లూరు, మార్చి13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నేటి నుంచి ప్రారంభమవుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ కల్లూరు మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు అనేవి భయపడాల్సినవి కావని, విద్యార్థులు తమలో ఉన్న ప్రతిభను నిరూపించుకునే మంచి అవకాశం అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు చదివిన పాఠాలను గుర్తు చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో పరీక్షలను ఎదుర్కోవాలని ఆయన సూచించారు. భయం, ఆందోళనలను పక్కన పెట్టి ప్రశాంతంగా ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి జాగ్రత్తగా సమాధానాలు రాయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సాధించే విజయాలు వారి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలుస్తాయని, మంచి మార్కులు సాధించడం ద్వారా తమ కుటుంబానికి, పాఠశాలకు, గురువులకు, అలాగే పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నేటి నుంచి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటూ ఆయన తరఫున ఆల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు అందరూ విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసి ఉజ్వలమైన భవిష్యత్తు వైపు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఆకులవారి ఘనపురం 15వ వార్డులో ఫాగింగ్ కార్యక్రమం



**ఏటూరునాగారం, మార్చి13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ములుగు జిల్లా: ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపురం 15వ వార్డులో దోమల నివారణ చర్యల్లో భాగంగా ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ్యుడు నగవత్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఫాగింగ్ యంత్రంతో వీధుల్లో మందు పిచికారీ చేసి దోమల పెరుగుదలను అరికట్టే చర్యలు చేపట్టారు. వర్షాకాలం అనంతరం ప్రాంతంలో దోమల సంఖ్య పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వార్డ్ మెంబర్ నగవత్ కిరణ్ కుమార్ వెంటనే స్పందించి ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించించారు. ఈ సందర్భంగా నగవత్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కాలువలు, చెత్త పేరుకుపోయే ప్రదేశాలను శుభ్రంగా ఉంచితే దోమల పెరుగుదల తగ్గుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఖమ్మంలో అట్టహాసంగా మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం








### సినీ నటి శ్రీలీల చేతుల మీదుగా ఆవిష్కరణ

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి పొంగిలేటి

**ఖమ్మం, ప్రతినిధి మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** వస్త్ర వ్యాపార రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన మాంగళ్య షాపింగ్ మాల్ తన విస్తరణలో మరో కీలక అడుగు వేసింది. ఖమ్మం నగరంలో మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖను వైరా రోడ్ లో అట్టహాసంగా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించగా, ప్రముఖ సినీ నటి శ్రీలీల దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ఆవిష్కరించారు. 2012లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించింది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో విస్తరిస్తూ వస్త్ర వ్యాపార రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, దశాబ్దాల అనుభవంతో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల్లో ప్రజల ఆదరణ పొందిన మాంగళ్య యాజమాన్యం పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల్లా వ్యాపారాన్ని విజయవంతంగా నడిపిస్తున్నారని ప్రశంసించారు. త్వరలో తమిళనాడు రాష్ట్రంలో కూడా మాంగళ్య విస్తరించనున్నట్లు తెలిపారు. తరువాత నటి శ్రీలీల మాట్లాడుతూ, ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. మాల్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు, వినియోగదారులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం శ్రీలీల మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి అభిమానులతో మమేకమయ్యారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే తమ విజయ రహస్యం అని తెలిపారు. తమ స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేస్తూ వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నామని చెప్పారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్లతో పాటు వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు పెళ్లి షాపింగ్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేసుకునే అవకాశం కలిగింది. రూ.99 నుంచి రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్‌గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్ రాబోయే రోజుల్లో మరో 910 కొత్త ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని డైరెక్టర్లు తెలిపారు. భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రోడ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. ఇసుక లారీల వేగంతో పెరుగుతున్న ప్రమాదాలు....





**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మరియు అధిక వేగంతో తిరుగుతున్న ఇసుక లారీలేనని బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాల్లో సరైన డైవర్షన్ బోర్డులు, రోడ్డు మార్కింగ్‌లు, హెచ్చరిక సూచనలు మరియు సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అవి లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేదా లైట్లు లేకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు మరింత పెరుగుతున్నాయి. అదే సమయంలో ఈ మార్గంలో అధిక వేగంతో సంచరిస్తున్న ఇసుక లారీలు ప్రజల ప్రాణాలకు పెద్ద ముప్పుగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకుండా వేగంగా లారీలు నడపడం వల్ల ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి, సరైన డైవర్షన్లు, రోడ్డు మార్కింగ్‌లు, హెచ్చరిక సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, అలాగే అధిక వేగంతో తిరుగుతున్న ఇసుక లారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే ఈ నిర్లక్ష్యాన్ని వెంటనే ఆపాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బెల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు, మెరుగు రాజు, బిఆర్ఎస్ మండలం పార్టీ యూత్ అధ్యక్షులు మొర్రి రాజు యాదవ్, బిజెపి జిల్లా నాయకులు కత్తి హరీష్ గౌడ్, మొహమ్మద్ పాషా, కుక్కల సంపత్, పోతరాజు రమేష్, గొట్టేముక్కుల నరేష్, నవీన్, మహేష్, కార్తీక్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు




# మల్లంపల్లి మండల అభివృద్ధిపై నాయకుల డిమాండ్లు




**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్):** జేడి మల్లంపల్లి మండల కేంద్రంలో చీ ఎ 163 జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంటర్ లైట్ సిస్టమ్‌ను గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల ఉద్యమకారులు మరియు వివిధ సంఘాల నాయకులు మండల అభివృద్ధిపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు మాట్లాడుతూ ప్రజల దీర్ఘకాల పోరాటాల ఫలితంగా ఏర్పడిన మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని కోరారు. బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్ హెచ్160 రహదారి పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేవైఎం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ మాట్లాడుతూ జేడి మల్లంపల్లి మండలంలో పోలీస్ స్టేషన్‌తో పాటు మిగతా ప్రభుత్వ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల ఉద్యమకారుడు కుక్కల సంపత్ మాట్లాడుతూ మండల కార్యాలయాల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న గ్రామపంచాయతీకి చెందిన 16 గుంటల భూమిని కోర్టు తీర్పు ప్రకారం గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని అందులో మండల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని, లేకపోతే పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు మేరుగు రాజు, మహ్మద్ పాషా, మూడేడ్ల నవీన్, పోతరాజు రమేష్, ఒన్నాల మహేష్,గొట్టిముక్కల నరేష్ శర్మ , రజినీకాంత్, కందునూరి కార్తీక్ పాల్గొన్నారు.

# రేపు కరీంనగర్ నుండి కొండగట్టుదాకా "అంజన్న ఆశీర్వాద యాత్ర"

- అంజన్నకు మొక్కులు చెల్లించేందుకు సంజయన్న పాదయాత్ర
- బండి సంజయ్‌తో కలిసి పాదయాత్ర చేయనున్న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు...
- అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనేందుకు భారీ ఎత్తున తరలిరానున్న కాషాయ దళం
- టెన్త్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పోలీసులకు సహకరించాలని కోరిన కేంద్ర మంత్రి
- 8 గంటల్లో 40 కి.మీల పాదయాత్ర చేసి అంజన్నకు మొక్కులు చెల్లించుకోనున్న బండి సంజయ్.
- అంజన్న ఆశీర్వాద యాత్రను స్వాగతిస్తున్న భారీ ఎత్తున వెలిసిన ఫ్లెక్సీలు...
- మండుటెండలో దారి పొడవునా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్న స్వచ్ఛంద సంస్థలు


**కరీంనగర్,మార్చి13(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు (శనివారం) ఉదయం ప్రారంభించే "అంజన్న ఆశీర్వాద యాత్ర" లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని భారతీయ జనతా పార్టీ పక్షాన నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ సహా ఆ పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొననున్నారు. రేపు ఉదయం 7 గంటలకు వీరంతా కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకుంటారు. బీజేపీ పక్షాన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఉన్నారు. వీరంతా బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేసేందుకు సిద్ధమవుతున్నారు.మరోవైపు వేలాది మంది కాషాయ కర్తలు, భక్తమండళ్లు, స్వచ్ఛంద సంస్థలు, హనుమాన్ భక్తులు భారీ ఎత్తున బండి సంజయ్ తో కలిసి కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేసేందుకు సమాయత్తమవుతున్నారు. బీజేపీ పోలింగ్ బూత్ సభ్యుల నుండి పార్టీ రాష్ట్ర నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. మరోవైపు అంజన్న ఆశీర్వాద యాత్ర నేపథ్యంలో కరీంనగర్ అంతా కాషాయ మయమైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద యాత్ర"కు వచ్చే వారికి స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున అలంకరణ చేస్తున్నారు.మరోవైపు ఎండాకాలం ప్రారంభం కావడం కరీంనగర్ లో రేపు 37 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మేరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో, పాదయాత్రలో పాల్గొనే వారికి అవసరమైన మంచి నీళ్లు, మజ్జిగ వంటి పానియాలను దారి పొడవునా అందుబాటులో ఉంచేందుకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి. వీరితోపాటు స్వచ్ఛంద సంస్థలు, భక్తమండళ్ల నిర్వాహకులు సైతం స్వచ్ఛందంగా ఈ పాదయాత్రలో పాల్గొనే వారికి పులిహోర, మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రస్తుతం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో




నిమగ్నమై ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర"లో పాల్గొనేందుకు ఈరోజు రాత్రి(శుక్రవారం) ఢిల్లీ నుండి బయలుదేరి అర్ధరాత్రి సమయానికి కరీంనగర్ చేరుకుంటారు. శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు వెళతారు. అక్కడ అమ్మవారిని దర్శించుకుంటారు. మహాశక్తి ఆలయ ప్రాంగణం నుండే పాదయాత్ర ప్రారంభం కానుండటంతో బీజేపీ ప్రజాప్రతినిధులు, కాషాయ శ్రేణులు, భక్తమండళ్ల ప్రతినిధులంతా పొద్దున్నే అక్కడికే చేరుకుంటారు. వారితో కలిసి సరిగ్గా 7 గంటలకు బండి సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను ప్రారంభిస్తారు. అంజన్న ఆశీర్వాద యాత్రను పురస్కరించుకుని కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అడగడుగునా బండి సంజయ్ కు మంగళహారతులు, పూల జల్లులు, వీర తిలకంతో స్వాగతం పలికేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు, కాషాయ సైనికులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పెద్ద ఎత్తున అలంకరణ చేసే పనిలో కాషాయ శ్రేణులు నిమగ్నమయ్యాయి.ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా క్రమశిక్షణతో నడుస్తూ అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాషాయ శ్రేణులను కోరారు. ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా




ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా ఈ యాత్ర కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ హాజరై "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను విజయవంతం చేయాలని విజప్తి చేశారు.




## కాలువల శుభ్రతకు వార్డ్ మెంబర్ నాగరాజు చర్యలు



**ఏటూరునాగారం:మార్చి13(పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని 14వ వార్డులో పారిశుధ్యాన్ని మెరుగుపరిచే దిశగా వార్డ్ మెంబర్ గండేపల్లి నాగరాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వార్డులోని కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదరాలను తొలగించేందుకు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం ఆగిపోవడం, దోమలు పెరగడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గుర్తించిన నాగరాజు వెంటనే స్పందించి కాలువలను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా సహకరించాలని కోరారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

## కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు అండగా భూక్య జంపన్న ఉచిత మెగా వైద్య శిబిరాలతో సేవలు

- హైదరాబాద్‌లో విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి

**తాడ్వాయి,మార్చి13(పీసీడబ్ల్యూ న్యూస్):** భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ద్వారా చికిత్స పొందిన పలువురు రోగులు హైదరాబాద్‌లో కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జంపన్న వారిని ఆత్మీయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈనెల 11వ తేదీన తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురిని ఎంపిక చేసి హైదరాబాద్‌కు తరలించి నిపుణుల వైద్యుల ద్వారా ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాక రోగులు తిరిగి తాడ్వాయికి చేరుకోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇప్పటివరకు 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా సుమారు 16 వేల మందికి పైగా బీపీ, షుగర్ మరియు కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు.అలాగే కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలను గుర్తించి ఇప్పటివరకు 3,284 మందికి పైగా విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తూ కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న పేదలకు నిరంతరం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జంపన్న తెలిపారు. జంపన్న చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలకు స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా శ్రీ కుమ్మర మొల్లమాంబ జయంతి వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తొలి తెలుగు మహిళా కవయిత్రి, కుమ్మర ఆడపడుచు శ్రీ కుమ్మర మొల్లమాంబ 586 జయంతిని ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. రామాయణాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా అచ్చ తెలుగులో రచించిన గొప్ప ధన్యజీవి అని, మొల్లమాంబ జీవిత చరిత్ర గురించి ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడారు. గౌరవాధ్యక్షులు చిలువేరు జనార్ధన్, జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్, బీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షులు యాదల నాగేశ్వరావు, యువజన విభాగం అధ్యక్షులు దరిపల్లి వీరబాబు, ఖమ్మం టౌన్ కోశాధికారి బాడిశ హరీష్, మల్లెల వీరబాబు, నీలకంఠం రామారావు, చలిగంటి బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- సరిపోను వంట గ్యాస్ నిల్వలు
- ప్రజలు ఎటువంటి ఆందోళన చెందొద్దు


**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో సరిపోను గృహావసరాల వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ, అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ దిశగా అధికారులు,



గ్యాస్ డీలర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్యాస్ కొరత ఉందని, అవసరం లేకున్నా బుకింగ్ చేసుకోవడం, ఆందోళన చెందడం వద్దని అన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. ఎల్.పి.జి. గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అంగన్వాడీ లకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు వుండవద్దని తెలిపారు. శుక్రవారం హోటళ్ళు, రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహవసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేసినట్లు, 18 సీలండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గృహావసరాల గ్యాస్ దుర్వినియోగం, బ్లాక్ మార్కెట్ చేస్తే సహించేది లేదని, ఎస్మా యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, జిల్లా ఇంచార్జ్ రవాణాధికారి శ్రీనివాసరావు, ఆయిల్ సంస్థల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి. గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ సచివాలయంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు




ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు




నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి. లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహా వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పంటలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, యాసంగి ధాన్యం సేకరణకు గన్నీ లు, ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకు జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 4.96 లక్షల ఎల్. పి.జి. కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని, సాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని అన్నారు. ధాన్య సేకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, వాసంతి, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, ఇరిగేషన్ ఇఇ అనసీయ, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు పాల్గొన్నారు.

---

# భూదాన్ భూములలో అర్హులైన వారందరికి పట్టాలు ఇవ్వాలి

**- ఇరాన్పై అమెరికా దురాక్రమణ యుద్ధాన్ని భారత్ ఖండించాలి: సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భూదాన్ భూములలో అర్హులైన వారందరికి పట్టాలు ఇవ్వాలని, ఇరాన్ మీద అన్యాయంగా, దుర్మార్గంగా అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య లు అన్నారు. సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... భారతదేశం భద్రతా మండలిలో ఇరాన్కు వ్యతిరేకంగా ఓటు వేయడం, అమెరికా దురాక్రమణను పల్లెత్తు మాట అనక పోవడ మన దేశ 145 కోట్ల ప్రజలకు, దేశాభిమానానికి అవమానకరమైనది. అమెరికా దురాక్రమణ దారి ముందు మోడీ ప్రభుత్వం తలవంచి, లొంగిపోవడం తప్ప ఇది మరొకటి కాదు. ఇరాన్తో స్నేహపూర్వక దేశంగా మన దేశం వుండి, ఆ దేశ సార్వభౌమాధికారాన్ని గుర్తించి బలపరచక పోవడం, ఆ దేశ సుప్రీం లీడర్ అమతుల్లా ఖోమైనీ దారుణ హత్యను ఖండించక పోవడం అన్యాయమైనది. ఆదానీ కేసు, అంబానీ పెట్టుబడులకు అమెరికాలో లాభం చేకూర్చడం కోసం, ఎఫెన్ ఫైల్స్ లో లోగుట్లను మరుగుపరచు కోవడం కోసం మోడీ ప్రభుత్వం ఈ వైఖరి తీసుకోవడం మన దేశ సార్వభౌమాధికారానికి, స్వతంత్ర విధానాలకు పరీక్ష. ఈ లొంగుబాటు విధానం, రష్యా నుంచి ఆయిల్ దిగుమతి చేసుకోవడానికి నెల రోజులు అమెరికా గడువు ఇవ్వటంలోనే మరింత స్పష్టమయ్యింది. ఇప్పటికైనా అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని భారతదేశం ఖండించి, ఆపడానికి, శాంతి నెలకొనడానికి కృషి చేయాలి.యుద్ధం చూపి గ్యాస్ ధరలు పెంచడాన్ని, గ్యాస్ను బ్లాక్ కు తరలించి, కొరతను సృష్టించడాన్ని, ప్రజలపై భారం మోపే పద్ధతులను నివారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.భూదాన బాధితులలో నిజమైన బాధితులందరికి స్థలం, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన భూములలో పేదల ఇండ్లు కూలగొట్టి, తామే ఇండ్లు ఇచ్చామనే ప్రభుత్వ, అధికారుల వైఖరి అన్యాయమైనదన్నారు. కూలగొట్టకుండా, నిజమైన అర్హులకు ఇవ్వాల్సిందన్నారు. మా పార్టీతో సహా అనేక మంది ఆ డిమాండ్ చేసినా అక్రమార్కుల బూచీ చూపి ప్రభుత్వం పేదల ఇండ్లను కూలగొట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. అఖిల పక్ష పార్టీలు,




సంస్థలు, వ్యక్తులు వారి వారి పద్ధతుల్లో చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి అక్కడ 311 మందికి పట్టాలు ఇచ్చింది. అయితే 2018 నుంచి అక్కడ ఇండ్లు వేసుకున్న, ఆ స్థలంలో వున్న పేదలలో చాలా మందికి, ఇంకా చెప్పాలంటే ఎక్కువ మందికి అవకాశం రాలేదు. చాలా మంది మధ్యలో చేరిన వారికి, మధ్యవర్తుల ప్రమేయంతో వచ్చిన వారికి ఇండ్లు వచ్చాయని విమర్శించారు. అనేక నష్టాలను తెచ్చింది. అనేక మంది జీవితాలలో విధ్వంం సృష్టించింది. అందుకే జిల్లా అధికారులు, ప్రభుత్వం అక్కడ నివసించిన పేదలందరికి తగిన పరిశీలన ద్వారా గుర్తించాలని, వారికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము.**భూదాన భూములపై శ్వేత పత్రం ప్రకటించాలి** పేదల కోసం ఇచ్చిన భూదాన భూములు లక్ష ఎకరాలకు పైగా రాష్ట్రంలో వున్నాయి. ఈ భూములు అనేక మంది అక్రమార్కుల కబ్జా చేశారు. భూదాన బోర్డులోని వారు సైతం వారి ఇష్టాఇష్టాల ప్రకారం అనేక రకాలుగా అక్రమాలతో కుమ్మక్కై అమ్ముకున్నారు. చివరకు గత ప్రభుత్వం, అధికారులు కలిసి ఆ రికార్డులు అన్ని మాయం చేశారని ఆరోపించారు. పేదలకు చెందాల్సిన ఆ భూములపై రికార్డులు వెలికి తీసి, వాటి వివరాలన్నీ ప్రజలకు శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భూములు అక్రమార్కుల చేతిలో నుండి విడిపించాలి. నిజమైన పేదలకు పంచాలి. ఈ కార్యక్రమంలో గుండా సత్యనారాయణ రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, వరగాని కోటేశ్వరరావు,సీవై పుల్లయ్య, జి రామయ్య, ఆవుల అశోక్, మలీదు నాగేశ్వరరావు, కోలెటి నాగేశ్వరరావు, సీహెచ్ శిరోమణి, టీ ఝాన్సీ, ఏ మంగతాయి, ప్రతాపనేని శోభ, ఆజాద్, కె. శ్రీనివాస్కవిత, మేడి అనిత తదితరులు పాల్గొన్నారు.

---

# యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలి

- **జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య, తాళ్లూరి వేణు గోపాల్**
- **ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన, ధర్నా**






**ఖమ్మం ప్రతినిధి, మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ వందలాది పెన్షనర్లు శుక్రవారం నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, మానవహననాన్ని ఆపాలి, పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య, తాళ్లూరి వేణు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు ఇంకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణకు పూనుకోవాలని, తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... అమెరికా - ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని, బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ, ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రావు, కార్యదర్శి టి జనార్ధన్, పి. జానయ్య, సీనియర్ నాయకులు సి. బాబురావుతో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు, ఆర్ రాధాకృష్ణ, దొడ్డ రమేష్, జి ఆదినారాయణ, నాగేశ్వరరావు, సిహెచ్ బాబు, సత్యనారాయణ, వెంకటపతి రాజు, ఆంజనేయులు, పని రాజ్ కుమార్, గోవిందు, మోహన్ దాస్, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# రక్తదానం ప్రాణదానంతో సమానం: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి




**వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం**

**రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**పాల్గొన్న అందె బాబయ్య, ఏసిపి లక్ష్మీనారాయణ తదితరులు**



**షాద్ నగర్,మార్చి 13 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రక్తదానము ప్రాణదానంతో సమానమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.తెలంగాణ డైగ్నోస్టిక్ వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాని సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయాలని మనమందించే రక్తంతో ఎంతోమంది ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వాళ్లమవుతామని, ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ ల్యాబ్ టెక్నీషియన్స్ని అభినందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.బిజెపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, ఎసిపి లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ నందరం అశోక్, మాజీ కౌన్సిలర్ నందకిషోర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల వెంకటేష్,శివ చారి,దినేష్ సాగర్,యువసత్తా లక్షణ్ ,టిడిపి జిల్లా ప్రెసిడెంట్ అరవింద్ చారీ ,షాద్నగర్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజేష్,సెక్రటరీ ఏ.యాదయ్య, శివకుమార్, ఏ.అమర్, టిడిపి సభ్యులు సందీప్

